రోడ్డుపై వరినాట్లు వేస్తున్న మహిళలు

గుంతల రోడ్డులో వరినాట్లు వేసి నిరసన

ప్రజాశక్తి-మడకశిర

రొళ్ల మండలంలోని మల్లినమడుగు ప్రధాన రహదారి గుంతలమయమైంది. దీంతో శుక్రవారం మహిళలు వినూత్నరీతిలో గుంతల్లో నిలిచిన నీటిలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రహదారి ఈ దుస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలవడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. విధి లేని పరిస్థితిలో ఇలా గుంతల రోడ్డులో వరినాట్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్డుకి ఇరువైపులా డ్రెయినేజీ లేకపోవడంతో రోడ్డుపైకి నీరు చేరుతున్నాయని వాపోయారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఉగ్రదాడి తదుపరి పరిణామాలపై నిజాలు నిగ్గు తేల్చాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్

ప్రజాశక్తి - గుంతకల్లు

కాశ్మీర్‌లోని పెహల్గాం పర్యాటక ప్రాంతంలో జరిపిన ఉగ్రవాదుల దాడులలో 26 మంది పర్యాటకులు మృతి చెందడం బాధాకరమని అయితే ఆ ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలని సిపిఎ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ డిమాండ్ చేశారు. పెహల్గాం ఉగ్రదాడుల అనంతరం జరిగిన పరిణామాలపై సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఆపార్టీ పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన వి. రాంభూపాల్ మాట్లాడుతూ పెహల్గాం ఉగ్రవాదుల దాడికి దేశవ్యాప్తంగా సమైక్యతా భావం వెల్లివిరిసిందన్నారు. అయితే అమెరికా దేశ అధ్యక్షులు ట్రాపర్ చొరవతో కాల్పుల విరమణ తదనంతరం జరిగిన సంఘటనలు ఇన్నేళ్ల దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చాయన్నారు. మత విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు ఉగ్రదాడుల జరిగాయని అయితే యుద్ధోన్మాదంతో రెచ్చిపోయిన మూకలు అధికారుల మీద వారి కుటుంబ సభ్యుల మీద చేస్తున్న ట్రోలింగ్ దాడులు సమైక్యతకు సవాళ్లు విసురుతున్నా యన్నారు. ఆ ఘటనపై ఇంత జరుగుతున్నా దేశ ప్రధాని మోడీ మౌనమునిగా మారిపోవడం మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపికి మద్దతు ఇస్తున్న టిడిపి,జనసేన పార్టీల ముఖ్య నేతలు ఖండించకపోగా బిజెపి తిరంగా యాత్రను ప్రభుత్వ యాత్రగా మార్చి లౌకిక శక్తులను దూరం చేసుకుంటున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలు చేస్తున్న ఈ దుర్మార్గపు చర్యలను వైసిపి కూడా వ్యతిరేకించడం లేదన్నారు. బిజెపికి ఉపయోగపడే చర్యలు అంతిమంగా ఈ మూడు పార్టీలకు చేటు చేస్తాయని గుర్తించాలన్నారు. యుద్ధోన్మాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక రాష్ట్ర వారసత్వపు విలువలను కాపాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపైనే కాకుండా దేశ ప్రజలపై కూడా ఉందన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. ఈ ఘటనతో త్రివిధ దళాల ఉన్నతాధికారులపై ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు షోషల్ మీడియాలో వ్యతిరేకంగా ట్రోలింగ్‌లు చేయడం దుర్మార్గమన్నారు. సైనికులను, అధికారులను, మహిళలను కించపరిచే విధంగా మతోన్మాద శక్తులు షోషల్ మీడియాలో ట్రోలింగ్లు చేస్తుంటే కేంద్రంలోని పెద్దలు స్పందించకపోవడం అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. పెహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్తాన్ పై మన దేశం యుద్ధం చేసేందుకు సిద్ధం అయిందన్న రీతిలో మోడీ సర్కారు జిమ్మిక్కులు చేసిందన్నారు.పాకిస్తాన్ మన దేశంపై దండెత్తి వస్తే ఎలా రక్షణ పొందాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా సైనికులతో మాక్ డ్రిల్ చేయించి దేశ ప్రజలను మభ్య పెట్టిందన్నారు. ఉగ్రవాదులను మట్టుపెట్టక ముందే ఇరు దేశాల మధ్య చర్చలు లేకుండా కాల్పుల విరమణ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇరు దేశాల మధ్య చర్చలు జరిపి యుద్ధం తనే నిలువరించా నని అమెరికా అధ్యక్షులు ట్రంప్ ట్విట్టర్ వేదికగా ప్రకటించడం దేశ సార్వ భౌమత్వానికి విఘాతం కలిగించేలా ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ ఘటనపై తన అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ దాని అనుబంధ సంఘాలతో సైన్యంపై,అధికారులపై,మహిళలపై సోషల్ మీడియాలో వ్యతిరేకంగా ట్రోలింగ్‌లు చేస్తోందని ఆరోపించారు. ఏది ఏమైనా ఆ ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఈ సదస్సులో సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ జిల్లా నాయకులు సూరేష్, సిపిఐ నాయకులు సురేష్, రిటైర్డు ప్రిన్సిపల్ రామకృష్ణ నాయుడు, ప్రజా సంఘం నాయకులు తారకేష్, వై. శ్రీనివాసులు, ఆదినారాయణ, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ నాయకులు సాకె నాగరాజు, జగ్గిలి రమేష్, కసాపురం రమేష్, పట్టణ నాయకులు డి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఉలిగప్ప, ఓబులేసు, షాష, అబ్దుల్లా, భాష, రామునాయక్, జ్యోతి, జయమ్మ, సూరి, షాకీరా తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు అండగా సిఐటియు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సిఐటియు పోరాడుతూనే ఉంటుందని కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్మికులతో కలసి సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం, చేసిన పోరాటాల గురించి వివరించారు.కార్మికులు ఉన్నంతవరకు సిఐటియు ఉంటుందన్నారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవచ్చన్నారు. సమాన పనికి సమాన వేతనం, సంక్షేమ పథకాలు అమలు, ఈఎస్ఐ, పిఎఫ్ తదితర ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు కార్మికులందరూ ఏకం కావడమే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ల యూనియన్ నాయకులు నాగార్జున, నరసింహులు, పెద్దన్న, రామయ్య, గోవిందు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో నాయకులు, కార్మికులు

పిఎం సూర్యఘర్‌పై విస్తృత అవగాహన

కలెక్టర్ టిఎస్. చేతన్

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ తో పాటు జెసి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై విస్తృత అవగాహన చేపడుతున్నామని కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పిఎం సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని నియోజకవర్గస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని 2. 20 కోట్ల మంది ప్రజలను యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని, జూన్, 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో లక్ష ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంపై తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ సిఎస్ కి తెలియజేస్తూ జిల్లాలో కొన్ని లక్షల మంది ప్రజలను యోగా కార్యక్రమంలో పాల్గొనేలా లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, జూన్ నెల 21వ తేదీన జిల్లాస్థాయిలో లేపాక్షిలో యోగ కార్యక్రమంలో నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో ఓ మోస్తరు వర్షం.. వీధులు జలమయం

చల్లబడిన వాతావరణం... ఉక్కపోత నుంచి ఉపశమనం...

కదిరిలో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి పట్టణంలో శుక్రవారం ఉదయం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వీధులన్నీ జలమయమై చెరువులను తలపించాయి. దీంతో కొద్దిసేపు రాకపోకలు సాగించడానికి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా మూడు నెలలుగా ఎండ వేడి, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. అలాగే ముంగారు ముంచుకొస్తున్న తరుణంలో నైరుతి రుతుపవనాలు ప్రారంభం కావడంతో కదిరితో పాటు చుట్టుపక్కల మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముంగారు వర్షాలు పంటల సాగుకు, భూమి దుక్కి, సేద్యం పనులకు ఎంతో దోహదపడతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమతుల్లేని క్లినిక్‌లపై చర్యలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

అనుమతులు లేకుండా ప్రయివేటు క్లినిక్‌లు నిర్వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలోకదిరి ఐఎంఎ, ప్రయివేటు, ప్రభుత్వ డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు జిల్లా వైద్యాధికారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో జననాల ధ్రువీకరణ సరైన పద్ధతిలో నిర్వహించారు. స్త్రీ పురుషుల జననాల సంఖ్యపై అవగాహన కల్పించారు, అలాగే అనధికార అబార్షన్లు నిర్వహించే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్మిషన్ లేకుండా క్లినిక్లు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందనిడాక్టర్లు అందుబాటులో ఉండి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఒ నాగేంద్ర నాయక్ , డెమో బాబా ఫక్రుద్దీన్, డాక్టర్లు శంకరయ్య, విద్యాసాగర్, చంద్రశేఖర్ రెడ్డి, మదన్ కుమార్, సతీష్, హుస్సేన్, భాస్కర్ నాయక్, అశోక్ కుమార్ రెడ్డి, మారుతి ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒను సన్మానిస్తున్న డాక్టర్లు

ఆర్‌డిటిపై ఆంక్షలు తొలగించాలి

ప్రధాని, సిఎం, డిప్యూటీ సిఎం, రాష్ట్ర మంత్రులకు రఘువీరా లేఖ

ప్రజాశక్తి-మడకశిర

ఆర్‌డిటి(రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు)పై ఆంక్షలు తొలగించాలని సిడబ్ల్యుసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్, పయ్యావుల కేశవ్, సవిత, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి లేఖలు రాశారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌డిటి 4.5 లక్షలకు పైగా కుటుంబాలకు విద్య, వైద్య, వ్యవసాయ రంగాలతో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అలాంటి సంస్థకు విదేశీ నిధులు అందకుండా విధించిన ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తొలగించాలని కోరారు. 1970లో ఎఫ్‌సిఆర్‌ఎలో నమోదైన ఆర్‌డిటి సంస్థ 50 ఏళ్లకు పైగా మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా నిస్వార్థ సేవలందిస్తోందన్నారు. విదేశీ నిధులపైనే ఎక్కువగా ఆధారపడుతోందని, ఇప్పుడు ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యువల్‌ను నిలిపివేయడంతో ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాపై ఎక్కువ ప్రభావం పడనుందన్నారు. జిల్లాలో పేదల నుంచి సంపన్నుల వరకూ ఆర్‌డిటి సేవలు పొందని కుటుంబాలు లేవంటే అతిశయోక్తి కాదన్నారు. ఇలాంటి సంస్థ గురించి కేంద్రానికి నివేదించి సేవలను పునరుద్ధరించాల్సిన బాధ్యత జిల్లా ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

మున్సిపల్ పాఠశాలలను పున: ప్రారంభించాలి

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలో మూతపడ్డ ఈ.సి. గర్ల్స్, బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ పాఠశాలను రాబోవు 2025-26 విద్యాసంవత్సరం లో పట్టణ శివారు ప్రాంతాల్లో పున:ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఎపిఎంటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, జనార్దన్, హరిప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు మల్లిఖర్జున రెడ్డి, బాలనారాయణ స్వామి, కేశవరెడ్డి, రామాంజనేయులు, మురళీ కృష్ణ, సురేంద్ర నాయుడు తదితరుల పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం పట్టణంలోని సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న అభయ ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహం నిర్మాణం కోసం వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు ఆదినారాయణ శుక్రవారం రూ.2 లక్షల వితరణ అందజేశారు. భారీ విగ్రహ ఏర్పాటు కోసం ఆదినారాయణ కుటుంబం స్వచ్ఛందంగా వితరణ అందచేయడం పట్ల ట్రస్ట్ చైర్మన్ వైసీ చంద్రశేఖర్ వైస్ చైర్మన్ రాయల్ గోపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిషోర్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా

ప్రజాశక్తి - హిందూపురం

పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం మార్గదర్శి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా తదితరులు పాల్గొన్నారు. కె. సాయికళ, కె.మాళప్ప దంపతులు 27 సంవత్సరాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉచిత వేసవి బడులను నిర్వహించి పేద చిన్నారులకు నిస్వార్థ సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, కో ఆర్డినేటర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అనంతరం ఇనాయతుల్లా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎంసి. గంగాధర్, ఉపాధ్యాయులు బిఎస్. కుమారి, మమత, శిరి, సాయి అరవింద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి - కదిరి టౌన్

మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాద్ ఉన్నీసా అధ్యక్షతన శనివారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కిరణ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో పాత కౌన్సిల్ ఉన్నప్పుడు సమావేశం నిర్వహించామని, ప్రస్తుతం మున్సిపాల్టీలో నూతన కౌన్సిల్ కొలువుతీరిందని, ఈ నేపథ్యంలో సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కౌన్సిలర్లను కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలోని శ్రీకంఠపురం బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన ప్రహరీ, సీ.సీ. రోడ్డును మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, శ్రీకంఠపురం దగ్గర జాతీయ రహదారి నిర్మించడం వలన ఆ ప్రాంతం లోతట్టుగా మారిందన్నారు. దీంతో చెరువు నీరు ఇళ్లల్లోకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో ప్రజల సౌకర్యార్థం మునిసిపల్ సాధారణ నిధుల నుండి రూ. 39.50 లక్షలతో ప్రహరీ, సీ.సీ. రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. రాబోవు మూడు నెలల్లో శ్రీకంఠపురంలో సీ.సీ. రోడ్లు, కాలువలు నిర్మిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరీష్ కుమార్, దుర్గా మంజుళ, అంజలి రెడ్డి, టీడీపీ నాయకులు ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, కదిరప్ప, తిమ్మయ్య, చెరువు వెంకటేష్, గంగాధర్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పేరిట అవార్డు ప్రదానం హర్షణీయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా సినీ రంగంలో అవార్డులు ప్రకటించడం, ఆ అవార్డులు కూడా ఎన్టీఆర్ పేరిట ఇవ్వడం హర్షణీయమనిమున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డులు ప్రకటించి ఎన్టీఆర్ సిని అవార్డుకు నందమూరి బాలకృష్ణ పేరు ప్రకటించడం సంతోషయంగా ఉందన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంతోషం వ్యక్తం చేశారు. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ పేరిట అవార్డులు ప్రకటించడం ఎన్టీఆర్ ఇచ్చిన తగిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్, ఎమ్మెల్యే పిఎ బాలాజీ, రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నాయకులు భాస్కర్, అమర్నాథ్, మీడియా ప్రతినిధి చంద్రమోహన్ యాదవ్, డైమండ్ బాబా, రాము, నారాయణ స్వామి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు రాఘవేంద్ర, అయూబ్, మల్లికార్జున, గిరీష్ కుమార్, దుర్గా నవీన్, యువత నాయకులు భార్గవ్, ఆమీన్, శేఖర్, భాష ఖాన్, అన్వర్, మోత్కుపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ పార్టీ నేత పరమేష్

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణంలో ఎన్నో వేల కుటుంబాలు చేనేత వృత్తి మీద ఆధారపడి బతుకుతున్నాయని, కావున వారికి శాశ్వత బతుకుదెరువు, చేనేత వ్యవస్థను కాపాడడం కోసం చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయాలని ధర్మవరం కాంగ్రెస్‌పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా నేటికీ చేనేతలకు న్యాయం జరగలేదన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధం లేకుండా అందాల్సిన ముడిసరుకు రాయితీ ప్రతి నెలా అందాల్సిన రూ. 2వేల ఏడాదైనా ఇంకా జమ కాలేదని, ఇది ప్రభుత్వం వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం మేల్కొని చేనేత వ్యవస్థకు, చేనేత కార్మికులకు న్యాయం చేయాలని, లేనిచో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేనేతల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. చేనేత క్లస్టర్ ఏర్పాటు, ముడిసరుకు రాయితీ, ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యూవల్ సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజాపోరాటయాత్రలో అఖిల పక్షాన్ని కలుపుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

వీరజవాన్ స్మారక క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

వీరజవాన్ స్మారక క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఆర్‌డిటి జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో వీరజవాన్ మురళీనాయక్ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనేందుకు పలు జట్ల క్రీడాకారులు వచ్చారు. ముందుగా నిర్వాహకులు, క్రీడాకారులు వీర జవాన్ మరళీనాయక్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. నిర్వాహ కులు క్రీడాకారులను ఆరు జట్లుగా ఎంపిక చేశారు. తొలి మ్యాచ్‌లో కదిరి వారియర్స్ జట్టు కదిరి సూపర్ కింగ్స్ జట్టుపై విజయం సాధించింది. వారియర్స్ సారథి 53 పరుగులు చేయగా గోవర్ధన్ 5 వికెట్లతో రాణించారు. అలాగే కదిరి లిటిల్ స్టార్స్, నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉండగా వర్షం కారణంగా రద్దయింది. కార్యక్రమంలో కదిరి మండల క్రికెట్ సంఘం సభ్యులు ఎల్లప్ప, ముబారక్, సీనియర్ క్రీడాకారులు రేవంత్, సాయి, ప్రశాంత్, సాధిక్, వెంకటసాయి, తదితరులు పాల్గొన్నారు.

1న జిల్లా జూనియర్ హాకీ మహిళల జట్ల ఎంపిక

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

బి.సూర్యప్రకాష్

జూన్ 1వ తేదీ ఉదయం 9 గంటలకు పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి.సూర్యప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జూన్ 6 నుంచి 8వ తేదీ వరకూ భీమవరంలో జరిగే 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. అక్కడ ప్రతిభ కనపరిచిన క్రీడాకారిణులు ఆగష్టు 1 నుంచి 11వ తేదీ వరకూ కాకినాడలో జరిగే 15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికవుతారన్నారు. క్రీడాకారిణులు 1-1-2006 తర్వాత జన్మించి ఉండాలని, వెంట ఆధార్‌కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు వైసిపి నాయకుల సన్మానం

ప్రజాశక్తి-కొత్తచెరువు



మాజీ ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

మాజీ ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డిని శుక్రవారం వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా మహాలక్ష్మితో పాటు వైసిపి మండల నూతన కమిటీ సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు దాల్ మిల్లు సూరి, వాల్మీకి శంకర్, రఫీ, లక్ష్మీదేవి, వడ్డే నారాయణ, పూజారి పెద్దన్న, ఎస్.రామాంజనేయులు, యుగంధర్, హనుమంతరెడ్డి, తిప్పారెడ్డి, అలివేలమ్మ, శ్రీనివాసులు, పెయింటర్ కేశవ, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపిడిఒ సాయి మనోహర్ సూచించారు. ఎంపిడిఒ సాయిమనోహర్, డిప్యూటీ ఎంపిడిఒ అశోక్ నాయక్ శుక్రవారం గొట్లూరు గ్రామ పంచాయతీలో పర్యటించారు. వారు ప్రజల కు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి, గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. వారి వెంట సర్పంచి నరసమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

కొత్తచెరువు : మండల వ్యాప్తంగా శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో నటరాజు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి నగదు అందజేస్తారన్నారు.

ఘనంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-పావగడ

పట్టణంలోని స్వామి వివేకానంద ఇంటిగ్రేటెడ్ రూరల్ హెల్త్ సెంటర్ ఆడిటోరియంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని తాలూకా లీగల్ సర్వీస్ కమిటీ, న్యాయవాదుల సంఘం, శ్రీరామకృష్ణ సేవాశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి.మాదేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.శేషానందన్, ప్రభుత్వ అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ సన్నీరప్ప, జిహెచ్.స్వామి జపానంద, న్యాయవాది మంజునాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

కార్మికులకు అండ సిఐటియు

కదిరిలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కార్మికుల హక్కులు, అభ్యున్నతి కోసం నిత్యం పోరాటం చేసేది సిఐటియు అని జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్.నరసింహులు తెలిపారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. నరసింహులు మాట్లాడుతూ 1970 మే 30వ తేదీ సిఐటియు ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. అయితే ఎన్నో ఏళ్లు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేలా బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ రద్దుకు ఉద్యమిద్దా మని పిలుపునిచ్చారు. అలాగే అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాబున్నీసా, సుజాత, లక్ష్మీ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాలు, లక్ష్మన్న, సిఐటియు నాయకులు ముస్తాక్, జగన్మోహన్, బాబ్‌జాన్, రామాంజనేయులు, రఫీ, సుధాకర్‌రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కోట స్కూల్ వద్ద ఉన్న స్థూపం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ జెవి.రమణ, కో కన్వీనర్లు టి.అయూబ్‌ఖాన్, ఎల్.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ హైదర్ వలీ, ఏ మారుతి ,డి చంద్రకళ, పోతక్క, బాబు, చెన్నకేశవులు, ఓబులప్ప, రమణమ్మ, బొగ్గు నాగరాజు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : స్థానిక భగత్‌సింగ్ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు, సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, గంగిరెడ్డి, మల్‌రెడ్డి, బావాజీ, దర్బార్‌రెడ్డి, శ్రీనివాసులు, చలపతినాయుడు, ఖలందర్, షఫీ పాల్గొన్నారు.

తనకల్లు : సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తనకల్లులో సిఐటియు మండల కన్వీనర్ ఒంటెద్దు వేమన్న, రైతు సంఘం నాయకులు ఎం.శివన్న ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, సిపిఎం మండల కన్వీనర్ శివన్న, రైతు సంఘం నాయకులు నాగేంద్ర, వ్యకాసం నాయకులు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.శ్రీనివాసులు, పంచాయతీ కార్మిక సంఘం జె.రమణప్ప, హమాలీ యూనియన్ సంఘం నాయకులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : స్థానిక గ్రామ సచివాలయం వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, రైతు సంఘం నాయకులు, కార్మికులు జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి కార్మికులు, ప్రజలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐకమత్యం పోరాటంతోనే హక్కులు నెరవేరుతాయన్నారు. బానిస బతుకుల నుంచి విముక్తి కోసం ఎర్రజెండా చేతబూని అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ ఐకమత్యంతో పోరాడాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు అక్కులప్ప, అంజి, నరసింహులు, కదిరప్ప, అనిల్, బాలకృష్ణ, పాల్గొన్నారు

ఓబులదేవరచెరువు : సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, వివి రమణ ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పని చేస్తూ మరణిస్తే ప్రమాద బీమా కల్పించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుళ్లాయప్ప, పంచాయతీ కార్మికులు అంజనప్ప, నాగేంద్ర, మాబాషా, సూరి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

తాడిమర్రి : సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసత్యసాయి వాటర్ సప్లయ్ ప్రాజెక్ట్ పంపు హౌస్ వద్ద తాగునీటి సరఫరా కార్మికులు సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పి.నారాయణ, కార్మికులు ఆర్వేటీ ప్రసాద్, నెట్టెం తిరుపాలు, సాకే లక్ష్మీనారాయణ, పిఎండి మధు, కప్పల నవీన్‌కుమార్, జి.రామకృష్ణ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ముదిగుబ్బలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు కార్మికుల కోసం పుట్టిందని, సిఐటియు ఆధ్వర్యంలో పేదల కోసం పోరాడిన అనుభవాలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బండల వెంకటేష్, ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబ్‌జాన్, బాబు, పోతలయ్య, రఫీ, టైలర్ ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట, తాడిమర్రి, తనకల్లులో సిఐటియు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న సిపిఎం, సిఐటియు నాయకులు

పౌర హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

సమాజంలోని ప్రతి పౌరుడు పౌరహక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పట్టణ డీఎస్పీ విజయ్‌కుమార్ సూచించారు. పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కర్నాటక నాగేపల్లిలో పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించారన్నారు. మనుషులందరూ సమానమేనని, చట్టాలు అందరికీ ఒకటే అన్నారు. ఎన్నో చట్టాలు చేసినప్పటికీ నేటికీ చాలా గ్రామాల్లో అంటరానితనం, కుల వివక్ష కొనసాగు తుందని, బాల్య వివాహాలు నిర్వహించరాదని చట్టం చెబుతున్నా నేటికీ కొన్ని చోట్ల అలాంటి సంఘటనలు మనం చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి వాటిని ప్రోత్సహించకుండా పౌరులు సహకరించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ గ్రామాల్లో కక్షలు, గొడవలకు పాల్పడకుండా గ్రామం అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లింగన్న, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని పార్థసారథి కాలనీలో పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డీఎస్పీ శివనారాయణస్వామి, ఆర్డీవో వివిఎస్ శర్మ, పట్టణ సిఐ నారాయణరెడ్డి, తహశీల్దార్ మురళీకృష్ణ హాజరయ్యారు. మానవుల హక్కులు, ప్రస్తుత సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఏ విధంగా న్యాయం పొందాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కొత్తచెరువు : ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మేజర్ పంచాయతీ సర్పంచి రాధానాగరాజు సూచించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని ఆర్‌డిటి పాఠశాలలో శుక్రవారం పౌర హక్కులపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలు కలిసి మెలిసి జీవించాలన్నారు. రాజ్యాంగంలో ప్రతిపాదించిన హక్కులు, విధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దురలవాట్లకు బానిస కాకుండా పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. బాల్య వివాహాలను నియంత్రించాలన్నారు. ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే 1098కి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో డివిఎంసి మెంబర్లు రామాంజనేయులు, గంగాధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, విఆర్ఒ నజీర్, ముత్యాలప్ప, విఆర్ఎ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక నాగేపల్లిలో పౌరహక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

నేడ కొండాపురంలో పౌర హక్కుల దినోత్సవం

గోరంట్ల : ఆర్‌డిఒ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కొండాపురం గ్రామ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

టిడిపికి ఎమ్మెల్యే రూ. 10 లక్షల విరాళం

పుట్టపర్తి క్రైమ్ : తెలుగుదేశం పార్టీకి తన వంతుగా రూ. 10 లక్షల విరాళం ప్రకటించినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ. 10 లక్షల చెక్కును నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి కడపలో జరిగిన మహానాడు వేదికపై పార్టీ జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబుకు అందజేసినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందించామన్నారు. నాయకులు కూడా పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఇదిలా ఉండగా శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తామని, ఆయా మండల కేంద్రాల్లో అందులో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో శనివారమే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సేవామందిరం సమీపంలో ముగ్గురు అరెస్ట్ చేసి వారి నుండి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. కర్నాటక మద్యం రవాణా అవుతున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మద్యం రవాణా చేస్తున్న నాగప్ప, హనుమంతరావు, పల్లవిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుండి s 108 హైవార్డ్స్ విస్కీ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్ల నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్ల అంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

రొద్దంలో మానవహారంగా ఏర్పడిన అధికారులు, ప్రజలు

యోగా చేయండి.. ఆరోగ్యంగా ఉండండి..

ప్రజాశక్తి-రొద్దం

'యోగా చేయండి.. ఆరోగ్యంగా ఉండండి' అని అధికారు లు సూచించారు. యోగాంధ్రలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నుంచి పురవీధుల గుండా యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలో గౌరాజుపల్లి గ్రామం వెళ్లే దారిలో మానవహారంగా ఏర్పడి ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రామ్‌కుమార్ యోగా చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయశంకర్ రాజ్, ఈవోఆర్‌డీ గోవిందప్ప, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'చలో వరంగల్'

ప్రజాశక్తి-కదిరిటౌన్

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి చేపట్టిన చలో వరంగల్‌కు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర ఉద్యోగులకు పిలుపునిచ్చారు. పట్టణంలో శుక్రవారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లాడుతూ మందకృష్ణ రాష్ట్రపతి నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకొని శనివారం ఢిల్లీ నుంచి వరంగల్‌కు వస్తున్నారన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు పెద్దఎత్తున వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆయనకు ఘన స్వాగతం పలకాలని కోరారు. అదేరోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. సమావేశంలో నాయకులు శివనాథ్, మహాజన్, వేమయ్య, ఆంజనేయులు, గంగన్న, పవన్, మురళి పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు

నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేసుకోవడంతో పాటు పాఠశాలలోనే పుస్తకాలు, తదితర విద్యా సామగ్రి విక్రయిస్తున్న ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఒ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్, టిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, ఎఐఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ డిమాండ్ చేశారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారే కాని మౌలిక సదుపాయాలు కల్పించడం లేవన్నారు. ఇవన్నీ తెలిసినా ఎంఇఒ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కొందరు ఎంఇఒలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ నిబంధనలు పాటించని పాఠశాలల వైపు చూడడం లేదని విమర్శించారు. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వృత్తి విద్య జిల్లా అధికారి లాజర్‌కు వినత పత్రం అందజేశారు.

టిడిపి గ్రామకమిటీ అధ్యక్షునిగా ఆంజనేయులు

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని ఇనగులూరు గ్రామ కమిటీ టిడిపి అధ్యక్షునిగా రామిరెడ్డిపల్లికు చెందిన మంకముతక ఆంజనేయులును నియమించినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు. అలాగే ఉపాధ్యక్షులుగా సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్ష్మీపతి, ఆంజనేయులు, భాస్కర్, శ్రీరాములు, తిరుపాల్‌నాయక్, మల్లికార్జునను నియమించారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తమను నియమించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచి చొరవతో విద్యుత్ దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి-నల్లచెరువు

మండలంలోని ఉబిచర్ల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో వీధిలైట్లు లేక గ్రామస్తులు రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని సర్పంచి సమీవుల్లా దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన శుక్రవారం వానను సైతం లెక్కచేయకుండా దగ్గరుండి వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచి సమీవుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కొనసాగిన భూనిర్వాసిత రైతుల నిరసన

ప్రజాశక్తి-ముదిగుబ్బ

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులు ఐదో రోజై శుక్రవారం తమ నిరసనను కొనసాగించారు. ఈ క్రమంలో కదిరిలో జరుగుతున్న జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్‌స్వామి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోమల ప్రకాష్ నాయుడు, చంద్రశేఖర్, శరత్‌కుమార్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, సుదర్శన్, భూములు కోల్పోయిన రైతులు హనుమంతు, మునికుమార్, సనత్‌కుమార్, విశ్వనాథ్, నరేష్, రాజేంద్ర, రాజేష్, జయచంద్ర, నారాయణస్వామి, వెంకటేష్ నాయక్, మహిళలు షాను, లక్ష్మీదేవి, నరసమ్మ, సుజాత పాల్గొన్నారు.



చిగురుపాటి కుమార్‌స్వామికి వినతిపత్రం ఇస్తున్న భూనిర్వాసిత రైతులు

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఆర్‌డిటి(రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు) విదేశీ నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు చిలమత్తూరు మోహన్‌గాంధీ డిమాండ్ చేశారు. ఆర్‌డిటి 56 ఏళ్లుగా ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు వేలాది గ్రామాల్లో 4.5 లక్షల కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, వ్యవసాయం, పర్యావరణం, వికలాంగుల సంక్షేమం, తదితర రంగాల్లో అమూల్యమైన సేవలు అందిస్తోందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఎ(ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) లైసెన్సును రద్దు చేయడంతో విదేశీ నిధులు ఆగిపోయాయన్నారు. తద్వారా ఆ సంస్థ సేవలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2,697 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్, 67శాతం ఉపాధి రేటుతో ఉన్నత విద్య అవకాశాలు. సిఇటి(సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ద్వారా 2వేల మందికి ఉచిత విద్య, 6 ఏళ్ల కార్పొరేట్ శిక్షణ, తదితర కార్యక్రమాల నిర్వహణ ప్రమాదంలో పడింద న్నారు. కావున వెంటనే ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్సును పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి-నల్లచెరువు

రోజూ యోగా చేయడం అలవాటు చేసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా, సంపూర్ణంగా ఉంటుందని డిప్యూటీ తహశీల్దార్ రవినాయక్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూల్‌లో రెవెన్యూ, ఎంపిడిఒ కార్యాలయాలతో పాటు పాఠశాల సిబ్బంది చేత యోగాసనాలు వేయించారు. డిటి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలతో సతమతమవుతూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ తరుణంలో ఆరోగ్యంగా, మానసిక ఉత్తేజంగా, సంతోషంగా ముందుకు సాగేందుకు యోగా ఒక సంజీవిని అన్నారు. ప్రతిరోజూ యోగాకు కొద్ది సమయం కేటాయించి ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు అన్ని రకాల పనులు సజావుగా ముందుకు సాగుతాయన్నారు. ప్రతిఒక్కరూ యోగాసనాల్లో పాల్గొని యోగా మాసాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్‌గుప్తా, వ్యాయమ ఉపాధ్యాయుడు షఫీ, సర్వేయర్ హరీష్, వీఆర్ఏలు వెంకటరమణ, రవిపతి, తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలు వేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది

నేరాలు ఘోరాలు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బత్తలపల్లి

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు ఎఎస్ఐ సోమశేఖర్ మూర్తి తెలిపారు. వివరాలు.. ఈ నెల 5వ తేదీ మండలంలోని పూలకుంట గ్రామానికి చెందిన కృష్ణా రెడ్డి, చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి మోటార్ సైకిల్‌పై యర్రాయ పల్లికి వెళ్తుండగా ఆ గ్రామం క్రాస్ వద్ద ఎన్‌హెచ్-42పై అనంతపురం వైపు నుంచి వచ్చిన కారు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణారెడ్డి అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అతడి భార్య దేవరపల్లి నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ తెలిపారు. మృతదేహానికి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు.

వివాహిత..

బుక్కపట్నం : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు.. మండలంలోని యాదాలంకపల్లి గ్రామానికి చెందిన పార్వతి(37) కుటుంబ కలహాలు, వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో ఈ నెల 21వ తేదీ వేరుశనగ పంట కోసం తీసుకొచ్చిన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆమె చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందింది. పార్వతి తల్లి లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోడూరు దేవాలయాల్లో చోరీయత్నం

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని కోడూరు గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శ్రీచౌడేశ్వరీ, శివాలయం, చెన్నకేశవ ఆలయాల్లో చోరీకి యత్నించారు. శివాలయంలో ఉన్న హుండీలను పక్కనే ఉన్న పొలాల్లోకి ఎత్తుకెళ్లి తాళాలు పగలగొట్టే ప్రయత్నం చేశారు. అలాగే ఆలయాల తాళాలు పగులగొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు పోలీసులు సమాచారం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైసిపి నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

మండలంలోని తలమర్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రామిరెడ్డి శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆ గ్రామం వెళ్లి రామిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. రామిరెడ్డి వైసిపికి చేసిన సేవలను కొనియాడారు. రామిరెడ్డి లేని లోటు పార్టీకి తీర్చలేనిదని తెలిపారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.